క్లుప్తంగా

ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి


సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ఆకుల రాజు

పార్వతీపురం టౌన్: ఈనెల 15వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ మేరకు విద్యార్థులకు అవసరమైన తాగునీరు, అత్యవసర వైద్య సదుపాయం ఏర్పాట్లు చేశామని కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రాజు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన స్థానిక ప్రభుత్వ కళాశాలలో విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులంతా బెంచీలపైన కూర్చుని రాసే విధంగా ఫర్నిచర్‌ను సిద్ధం చేశామని, సుమారు 26 రూములు పరీక్షలకు వినియోగించనుండగా అన్ని రూములు, వరండాలు, బహిరంగ ప్రదేశాలతో కలిపి 36 సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్ష నిర్వహించనున్నామని చెప్పారు. ఈ సీసీ కెమెరాల వీడియోలను ఇంటర్మీడియట్ బోర్డు నేరుగా హెడ్ ఆఫీస్ నుంచి లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పర్యవేక్షిస్తుందని తెలిపారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులు, సిబ్బంది మొబైల్‌ఫోన్ల వినియోగాన్ని పూర్తిగా నిషేధించామన్నారు. ఒక్క నిమిషం ఆలస్యాన్ని కూడా ఇంటర్ బోర్డు అనుమతించబోదని తెలిపారు. విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసుకునేలా ఏర్పాట్లు పూర్తి చేశామని వివరించారు.

వైద్య శిబిరాన్ని పరిశీలించిన డీఐఓ


వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

పార్వతీపురం టౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశాల, డీవీఎం ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాల్లో వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స వైద్య శిబిరాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డీఐఓ) డాక్టర్ టి.జగన్‌మోహన్‌రావు సోమవారం పరిశీలించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాలకు ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లకు, అక్కడ నిర్వహణ సిబ్బందికి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త దృష్ట్యా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బీపీ, సుగర్, జ్వరం, ఆయాసం, వికారం, వాంతులు, తలనొప్పి, కడుపునొప్పి, కీళ్ల నొప్పులు, డీహైడ్రేషన్ తదితర అనారోగ్య లక్షణాలకు శిబిరంలో ఏర్పాటు చేసిన మందులను ఆయన పరిశీలించారు. ఈ వైద్య శిబిరాన్ని పలువురు వినియోగించుకున్నారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఢిల్లీ వెళ్లిన ఐటీడీఏ పీఓ

సీతంపేట: సీతంపేట ఐటీడీఏ పీఓ బి.నవ్య సోమవారం ఢిల్లీ వెళ్లారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని వసతిగృహాల్లో పనిచేసిన కొంతమంది తాత్కాలిక ఉద్యోగులను ఇటీవల తొలగించారు. వారు జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో.. దీనిపై నేరుగా హాజరై వివరణ ఇవ్వాలని ట్రైబల్ వెల్ఫేర్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీని కమిషన్ ఆదేశించింది. అయితే రాష్ట్ర శాసనసభా సమావేశాలు ఉన్నందున ప్రిన్సిపల్ సెక్రటరీ హాజరు కాలేకపోవడంతో ఆయన తరపున పీఓ ఢిల్లీ వెళ్లినట్టు ఐటీడీఏ వర్గాల సమాచారం.

నేడు మండల సమావేశం

కురుపాం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ శెట్టి పద్మావతి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వి.శివరామప్ప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరుకావాలని కోరారు.

సారూ..పరిహారం చెల్లించరూ..


నర్సరీలో తొలగించిన మామిడి చెట్లను చూపుతున్న సుభద్రాదేవి

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని ఎస్.కే పాడు ఉద్యానవన నర్సరీ కేంద్రంలో చేపడుతున్న పర్యాటకాభివృద్ధి పనుల్లో భాగంగా కొన్ని మామిడి, కొబ్బరి చెట్లను అధికారులు తొలిగించారు. అయితే ఏడాది పాటు ఈ నర్సరీ ఫలసాయం అనుభించేందుకు బిడ్డిక సుభద్రాదేవి అనే గిరిజన మహిళ వేలాన్ని దక్కించుకుంది. అధికారులు చెట్లు తొలగించడంతో తనకు జరిగిన నష్టాన్ని పరిహారంగా చెల్లించాలని ఆమె కోరుతోంది. ఈ విషయంపై సంబంధిత ఉద్యానవన శాఖ అధికారుల వద్ద ప్రస్తావించగా.. నర్సరీలో చేపట్టబోయే అభివృద్ధి పనుల కోసం అడ్డుగా ఉండే కొన్ని చెట్లు తొలగించడం జరుగుతుందని వేలం పాట నిర్వహించే ముందు వేలంలో పాల్గొనేందుకు వచ్చిన వారందరికీ తెలియజేశామన్నారు. అన్నింటికీ ఒప్పుకున్నాకే వేలంలో నర్సరీని దక్కించుకున్న సుభద్రాదేవికి నర్సరీని అప్పగించడం జరిగిందన్నారు.

పోటెత్తిన పట్టభద్రులు

- ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక


ఓటుహక్కును వినియోగించుకుంటున్న ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్


పాచిపెంట: ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీపీ బద్నాన ప్రమీల


బలిజిపేట: ఓటు వేసేందుకు దివ్యాంగ ఉపాధ్యాయుడ్ని తీసుకువెళ్తున్న బంధువు


సాలూరు: ఓటరు స్లిప్పుల పంపిణీ ప్రక్రియ పరిశీలిస్తున్న ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర


సీతానగరం: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు


మక్కువ: క్యూలో ఉన్న ఓటర్లు

పార్వతీపురం/సాలూరు నెట్‌వర్క్: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాల్లో సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఈ రెండు నియోజకవర్గాల్లో దాదాపు 73 శాతం మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అధికార, పోలీస్ యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేసింది. అలాగే పోలింగ్ కేంద్రాల వద్ద ప్రాథమిక వైద్య చికిత్స శిబిరాలు ఏర్పాటు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం, పార్వతీపురం మండలంలో మొత్తం పట్టభద్రుల ఓటర్లు 3,977 మంది ఉండగా 3,253 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ అనంతరం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌కు బ్యాలెట్ బాక్సులను పోలీసు బందోబస్తు మధ్య తరలించారు

బలిజిపేటలో..

బలిజిపేట: మండలంలో 1,391 ఓట్లు ఉండగా 870 ఓట్లు పోలయ్యాయి. 83 వ నంబర్ పోలింగ్ బూత్‌లో 311మంది పురుషులు, 141మంది మహిళలు, 84వ పోలింగ్ బూత్‌లో 322మంది పురుషులు, 105మంది మహిళలు ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83వ బూత్‌లో ఎమ్మెల్యే జోగారావు దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అడిషనల్ ఎస్పీ దిలీప్‌కుమార్, ఆర్డీఓ హేమలత పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ రత్నకుమారి, ఎండీఓ భానుమూర్తి, ఎస్సై ప్రశాంత్‌కుమార్, ఎన్నికల నిర్వాహకులు, సిబ్బంది ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు.

సీతానగరంలో..

సీతానగరం: మండలంలో మొత్తం 1,258 మంది ఓటర్లుండగా 850 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 8 గంటలకు ప్రారంభం కాగా సాయంత్రం 4 గంటల సమయానికి 791 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం సాయంత్రం 4 గంటల సమయానికి ముందు పోలింగ్‌కేంద్రం ఆవరణలో ఉండి పోలింగ్ అధికారి స్లిప్పుల ఆధారంగా 59 మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించడంతో 850 మంది ఓటును వినియోగించుకున్నారు. పోలింగ్‌కేంద్రాన్ని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, పార్వతీపురం ఆర్డీవో కె.హేమలత, డీఎస్పీ సుభాష్ సందర్శించారు. తహసీల్దార్ ఎన్వీ రమణ,ఎంపీడీఓ బి.కృష్ణమహేష్‌రెడ్డి, ఎస్సై కె.నీలకంఠం పర్యవేక్షణలో రెవెన్యూ పోలీస్ సిబ్బంది ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు.

ఎమ్మెల్యే సందర్శన..

సీతానగరం ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే అలజంగి జోగారావు సందర్శించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించిన అధికారులను కృతజ్ఞతలు తెలియజేశారు.

సాలూరు నియోజవర్గంలో..

సాలూరు నియోజకవర్గంలోని సాలూరు, పాచిపెంట, మక్కువ, మెంటాడ మండలాల్లో ఏర్పాటు చేసిన పోలిగ్ కేంద్రాలను ఐటీడీఏ పీఓ విష్ణుచరణ్, డీఎస్పీ సుభాష్, ఆర్డీఓ హేమలత, తదితరులు సందర్శించి పోలింగ్ సరళిపై ఆరా తీశారు. సాలూరు పట్టణంలోని మూడు కేంద్రాల్లో 2191 మంది ఓటర్లకు గాను 1562 మంది.. మక్కువలో 716 మందికి 536 మంది.. పాచిపెంటలో 386 ఓటర్లకు గాను 295 మంది .. మెంటాడ మండలంలో 942మంది ఓటర్లకు గాను 716 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర పట్టణంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి, స్లిప్పుల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు.


సాలూరు: పట్టణంలోని ఓ పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు


మక్కువ: ఓటింగ్ ప్రక్రియపై వివరాలు అడిగితెలుసుకుంటున్న ఆర్డీఓ హేమలత

ప్రశాంతంగా పోలింగ్

- సజావుగా ఎమ్మెల్సీ ఎన్నిక
- బారులుతీరిన పట్టభద్రులు
- సాయంత్రం వరకు కొనసాగిన పోలింగ్
- పాలకొండ, కురుపాం నియోజకవర్గంలో 76.27 శాతం పోలింగ్


సీతంపేట: బారులు తీరిన మహిళా ఓటర్లు


సీతంపేట: పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన సబ్‌కలెక్టర్ నూరుల్ కమర్

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైంది. ఓటుహక్కు వినియోగించుకునేందుకు పట్టభద్రులు ఆసక్తి చూపారు. పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో ఉన్న ఓటర్లందరికీ ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. సబ్‌కలెక్టర్ నూరుల్‌కమర్, ఇతర అధికారులు పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, డీఎస్పీ జీవీ కృష్ణారావు నేతృత్వంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. పాలకొండ నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మొత్తం ఓటర్లు 5014 మంది ఉండగా 3683 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కురుపాం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 3138 మంది ఓటర్లకు గాను 2494 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకున్నారు.

– సాక్షి, పాలకొండ, కురుపాం నెట్‌వర్క్


భామిని: పోలింగ్ కేంద్రం సమీపంలో శిబిరం వద్ద ఓటింగ్ సరళిపై పార్టీ నాయకులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కళావతి

పాలకొండ, కురుపాం నియోజవర్గాల్లో పోలింగ్ సరళి ఇలా..

మండలం	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	ఓటింగ్ శాతం
వీరఘట్టం	1319	949	71.95
సీతంపేట	868	754	86.87
భామిని	570	446	78.25
పాలకొండ	2257	1534	67.93
జి.ఎల్.పురం	608	543	89.31
కురుపాం	582	503	86.43
జియ్యమ్మవలస	596	497	83.39
గరుగుబిల్లి	723	529	73.17
కొమరాడ	629	462	73.44
మొత్తం	8157	6217	76.21


గరుగుబిల్లి: పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ హేమలత


జియ్యమ్మవలస: పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు బారులు తీరిన పట్టభద్రులు


గుమ్మలక్ష్మీపురం: భద్రగిరి ఏపీటీడబ్ల్యూఆర్ఎస్(బాయ్స్) పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న పట్టభద్రులు


పాలకొండ: పర్యవేక్షణ చేస్తున్న డీఎస్పీ, పోలీసులు


పాలకొండ: వీల్‌చైర్‌పై ఓటు వేసేందుకు వస్తున్న ఓటరు


పాలకొండ: బారులు తీరిన ఓటర్లు


భామిని: పోలింగ్ సమయం ముగిసే సరికి క్యూలో ఉన్న పట్టభద్ర ఓటర్లు


గరుగుబిల్లి: క్యూలో ఉన్న పట్టభద్ర ఓటర్లు


గుమ్మలక్ష్మీపురం: భద్రగిరిలోని 71వ పోలింగ్ కేంద్రాని పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ నూరల్‌కమర్


కొమరాడ: ఓటు వేసేందుకు క్యూలో నిలుచున్న ఓటర్లు


కురుపాం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు


కురుపాం: పోలింగ్ కేంద్రం వద్ద పోలీసుల బందోబస్తు


వీరఘట్టం: పోలింగ్ కేంద్రం వద్ద ఓటేసేందుకు బారులు తీరిన పట్టభద్రులు